నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
20 ఏప్రిల్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

## మాచర్లలో రెండో రోజు
# మూడు నామినేషన్ల దాఖలు



- ర్యాలీలకు పోలీసులు బ్రేక్
- పిన్నెల్లి, జూలకంటి నామినేషన్ దాఖలు

**మాచర్ల సూర్య ప్రతినిధి,మేజర్ న్యూస్**

ఈనెల 18న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం రెండో రోజు చేరింది. రెండో రోజున మూడు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాం ప్రసాద్ విలేకరులు తెలిపారు.రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జూలకంటి బ్రహ్మానందరెడ్డి తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా పిరమిడ్ పార్టీ తరఫున బచ్చు వెంకటేశ్వర్లు నామినేషన్ వేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయాలని సూచించినట్లు అదే విధంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఆయన కోరినట్లు తెలిపారు.






## మంగళగిరిలో
# సమరానికి సై

- అట్టహాసంగా వైఎస్సార్సీపీ అభ్యర్థి లావణ్య నామినేషన్
- భారీ సంఖ్యలో తరలి వచ్చిన పార్టీ శ్రేణులు

**మంగళగిరి,మేజర్ న్యూస్**

జనసంద్రంగా మారిన వీధులు.. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు..మద్దతు పలుకుతూ పెద్ద సంఖ్యలో బారులు తీరిన ప్రజలు.. దశదిశలా మార్మోగిన జై జగన్ నినాదాల నడుమ మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య నామినేషన్ దాఖలు చేశారు.సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన రెండో రోజు సమరానికి సై అంటూ బరిలో దిగారు.ఈ సందర్భంగా మురుగుడు లావణ్య ను అఖండ మెజారిటీ తో గెలిపించాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఎంపీ అయోధ్య రామిరెడ్డి,ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల,గంజి చిరంజీవి కోరారు.లావణ్య ను ఆశీర్వదించి అసెంబ్లీ కి పంపించాలని పిలుపునిచ్చారు.ప్రజా ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని విన్నవించారు. వైఎస్సార్సీపీ మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా మురుగుడు లావణ్య శుక్రవారం నామినేషన్ అట్టహాసంగా దాఖలు చేశారు.ఈ నేపద్యంలో మంగళగిరి నగరంలోని రోడ్లు పండగ వాతావరణాన్ని తలపించాయి.ఈ నామినేషన్ పర్వానికి నియోజకవర్గ ప్రజలు,పార్టీ కార్యకర్తలు స్వచ్ఛంగా తరలివచ్చారు. లావణ్యతో పాటు తన భర్త,వైఎస్సార్సీపీ

మిగతా 2వ పేజీలో

YSR CONGRESS PARTY





## ప్రజలకు మీలాంటి నాయకుడే కావాలి

**బొమ్మిడాల కృష్ణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన పెమ్మసాని**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** 'ప్రజలు మీలాంటి నాయకుడినే కోరుకుం టున్నారు ముక్కుసూటిగా మాట్లాడే నాయకత్వం భరోసా ఇవ్వగలదు.' అని ప్రముఖ పారిశ్రామికవేత్త బొమ్మిడాల కృష్ణమూర్తి గారు చెప్పారు. గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రింగ్రోడ్డు వద్ద గల బొమ్మిడాల కృష్ణమూర్తి నివాసానికి శుక్రవారం వెళ్లి కలిశారు. కృష్ణమూర్తికి శాలువా కప్పి గౌరవించిన అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులకు ఏటా 'స్ఫూర్తి' అవార్డుతో సత్కరిస్తున్న విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుంటూరులోని స్థానిక సమస్యలపై పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న వంతెనలు, డ్రైనేజీ ఇతర విషయాలపై ఇద్దరు కాసేపు మాట్లాడుకున్నారు. అనంతరం రైతాంగ సమస్యలపై చర్చించుకుంటూ కౌలు రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని పెమ్మసానిని కృష్ణమూర్తి కోరారు. ప్రజా సమస్యలపై సునిశిత దృష్టి గల పెమ్మసాని వంటి నాయకులు ప్రస్తుత రాజకీయాలకు ఎంతో అవసరమని ఆయన తెలిపారు.

## ఏసీబికి పట్టుబడ్డ ప్లానింగ్ అధికారి



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి అమరావతి కాలనీలోని ఉడా కార్యాలయంలో సిఆర్డిఏ ప్లాను అనుమతి ఇవ్వటానికి రూ.30 వేలు లంచం జూనియర్ టౌన్ ప్లానింగ్ అధికారి లీలా చంద్ర శేఖరరావు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గంట రాజేంద్రసాయి నాధ్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడిచేసి అదుపులోకి తీసుకొన్నారు.గుంటూరు రేంజ్ డీజి రాజేంద్రనాద్ ఆదేశాల మేరకు అవినీతి నిరోధకశాఖ ఏఎస్పి మహేంద్ర మాథే నేతృత్వంలో ఈ దాడి చేసి అదుపులోకి తీసుకొన్నారు.ఎన్నిల సమయం ఎవరి పనుల్లో వారుంటారనుకుంటే ఏసీబీ వారు వారిపని వారు చేశారు.ఈ దాడులలో డీఎస్పీ సత్యానంద్, ప్రతాప్ కుమార్,సిఐలు ఉన్నారు.

## కోలాహాలంగా శ్రావణ్ కుమార్ నామినేషన్



**తాడికొండ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తమ నామినేషన్ను దాఖలు చేశారు. తన మద్దతుదారులతో అడ్డరోడ్డు సెంటర్ కు చేరుకున్నారు. అడ్డరోడ్డు నుండి స్థానిక మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. శ్రావణ్ కుమార్ తో బిజెపి ,జనసేన ,ఎమ్మార్పీఎస్ నాయకులు జత కలిశారు. తమ నామినేషన్ ఎన్నికల అధికారి ఎం గంగరాజుకు అందజేశారు. దారి పొడవునా జై తెలుగుదేశం ,జై బిజెపి ,జై ఎమ్మార్పీఎస్, జై జనసేన అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పి .చంద్రశేఖర్, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు కంతేటి బ్రహ్మయ్య , ఎమ్మార్పీఎస్ నాయకులు కూచిపూడి సత్యం మాదిగ, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22,24 తేదీలలో భారీ ర్యాలీతో రెండు ప్రధాన పార్టీల నామినేషన్లు

**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గ . వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు ఈనెల 22,24 తేదీల్లో మరోసారి భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల అనుమతి మేరకు వైఎస్ఆర్సిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి 22వ తేదీ, కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి 24వ తేదీన భారీ ర్యాలీతో నామినేషన్ వేసేందుకు అనుమతి ఇవ్వడంతో వారు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ రెండు ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లను అధికారులు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారు.ఆరెండు రోజుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పట్టణంలో 144 సెక్షన్ అమలు చేస్తూ వ్యాపార సంస్థలను మూసేయిస్తున్నారు. ఇప్పటికే పోలీసులు మైకుల ద్వారా పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. తొలుత 18వ తేదీన . జూలకంటి బ్రహ్మారెడ్డి తమ నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి పంపించారు. మరో నామినేషన్ పత్రాన్ని శుక్రవారం ఆయన స్వయంగా వెళ్లి రిటర్నింగ్ అధికారి శ్యాం ప్రసాద్ కు అందజేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరో నామినేషన్ను 22వ తేదీన వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.ఇలా ఎవరి బలం వారు నిరూపించుకునేందుకు వారు సిద్ధమవుతున్నారు.

# సామాన్యుడికి ఉపాధి ఎక్కడ?

- పోలవరం నిర్వీర్యం జగన్ పుణ్యమే
- కాకుమాను మండల పర్యటనలో పెమ్మసాని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



కాకుమాను మండల పర్యటనలో భాగంగా గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. రేటూరు, అప్పాపురం, పెదనందిపాడు, కాకుమాను గ్రామాల్లో పర్యటించిన పెమ్మసానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రచార రథం వెంటనే నడుస్తూ జేజేలు పలికారు. దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తదితర టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు జగన్ కొత్తగా ఇవ్వడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వంలో అంతకుమించిన పథకాలు అందజేశారు. మంచినీరు, రోడ్లు ఇస్తే ఓట్లు రావని, ఆ డబ్బుతో ఓట్లు కొనుక్కోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారు. ఒక వ్యక్తికి ఉద్యోగం అందిస్తే, నెలకి రూ. 30,000 సంపాదించుకోగలిగిన అవకాశం కల్పిస్తే సంక్షేమ పథకాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఫిల్టర్ బెడ్స్ శుభ్రం చేయాలి, చెరువులకు నీరు అందించాలి, నిర్వహణ చేపట్టాలి, ఇవన్నీ సరైన క్రమంలో జరిగితేనే ప్రజలకు సరైన సమయంలో తాగు, సాగునీరు అందుతుంది. ప్రజలకు ఆపద వచ్చిందని తెలిస్తే చంద్రబాబు వెంటనే వచ్చి పరిష్కారం చూపిస్తారు. అదే ప్రజలు సమస్యలతో తల్లడిల్లిపోతున్నా సరే జగన్ కనీసం కన్నెత్తి చూడరు. ఇదే ఆ ఇద్దరు నాయకులకు ఉన్న తేడా. కల్తీ మద్యాన్ని గంజాయిని ఎవరు అరికట్టగలరు ప్రజలే నిర్ణయించుకోవాలి. రాష్ట్రం నిండా అప్పుల మయమైపోయింది. ఇళ్ల స్థలాలపై క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. రాష్ట్ర ఆదాయం కూలిపోయింది. కొన్ని రోజులు గడిస్తే జగన్ కు కనీసం అప్పు పుట్టే పరిస్థితి కూడా లేదు.

**పోలవరం పై చేతులు ఎత్తేసిన జగన్**

రివర్ టెండరింగ్ పేరుతో పోలవరంలో పనులు ఆగిపోయేదాకా జగన్ కు నిద్ర పట్టలేదు. చంద్రబాబు గారు సోమవారం పోలవరంగా సమయానికి కేటాయించుకుని మరీ 72% పనులు పూర్తి చేయించారు. ఇలా నాలుగింట మూడు వంతుల వంతు ప్రాజెక్టు పూర్తయిన పోలవరం పై కాంట్రాక్టర్లు మార్చడం, బిల్లులు ఆపేయడం వంటి పనుల వల్ల పోలవరం అర్థాంతరంగా నిలిచిపోయింది. మరో నెలలో మా ప్రభుత్వం వస్తుంది. మేము కూడా ఇలా చేయలేమా! రాజకీయం చేయడం మాకు చేతకాదా బ్రదర్! ఆ చిన్నపాటి కానీ మేము మా టిడిపి నీతికి నిజాయితీకి కట్టుబడి ఉన్నాం. సమాజంలో ప్రజలను సమతుల్యంగా ముందుకు నడిపించడం మాత్రమే చంద్రబాబుకు తెలుసు. ఆయన నాయకత్వంలో ఢిల్లీలోని ప్రతి గల్లీ తిరిగైనా సరే నిధులు సమీకరించి అభివృద్ధి చేయగల సమర్థత సామర్థ్యం నాకు ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిధులు సమీకరించి డ్రైనేజీ రోడ్లు మంచినీటి పథకాలకు సంబంధించిన అన్ని సదుపాయాలు అందేలా చూస్తాం. కాకుమాను గ్రామంలో స్థానికుల కోరిక మేరకు అడిగిన ఆర్వో ప్లాంట్ పై అంశంపై మాట్లాడుతూ ఎన్నికల వెంటనే ఆరో ప్లాంట్ ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ పరిస్థితులన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించి ప్రజలందరూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**స్మశానానికి కూడా రోడ్డు వేయలేని ప్రభుత్వం - బూర్ల రామాంజనేయులు**

దళితుల ఏరియాలో స్మశానానికి రహదారి కోరడం కనీస అవసరం కూడా తీర్చలేని ఈ ప్రభుత్వం శుద్ధ దండగ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్మశానానికి వెళ్లే రోడ్డు నిర్మాణం చేపడతాం. వైసిపి ఎమ్మెల్యే కనిపించడం లేదు - జనసేన నాయకులు గాదె వెంకటేశ్వర రావు. ఈ నియోజకవర్గంలో బుగ్గల తిరిగిన జగన్ ను నమ్మి ఇక్కడ ఒక ఎమ్మెల్యే అను గెలిపించారు. ప్రజల పుణ్యమా అని ఆమె మంత్రిగా కూడా పనిచేశారు. కానీ ప్రజా ప్రయోజనాల కంటే స్వప్రయోజనాలే ముఖ్యమని నిర్ణయించుకున్న ఆ మహిళా ఎమ్మెల్యే ఆరు నెలలుగా ప్రజల్ని వదిలేసి వెళ్లిపోయారు. ఆరు నెలలుగా కనిపించడం లేదు. మాటలు మోహం కడుక్కోవడానికి కూడా నీళ్లు లేక రూ. 200 రూపాయలతో ప్రజలు నీళ్ళు కొనుక్కుంటుంటే ఈ ఎమ్మెల్యే ఎటు వెళ్లిపోయారు? కూటమి తరపున పోటీ చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ గారు, బూర్ల రామాంజనేయులు ఇద్దరు ప్రజా నాయకులుగా ముందుకు వచ్చారు.

# మంగళగిరిలో సమరానికి సై

(మొదటి పేజీ తరువాయి)



నాయకులు మురుగుడు సత్యం,ఎమ్మెల్సీ హనుమంత రావు, ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కమల, గంజి చిరంజీవి హాజరయ్యారు. తొలుత తమ నివాసం నుండి పాత మంగళగిరి సీతారాముల కోవెల దగ్గరకు చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోవెల దగ్గర నుండి బోస్ బొమ్మ, హుస్సేన్ కట్ట సెంటర్,ఓల్డ్ మార్కెట్,మిద్దె సెంటర్,మెయిన్ బజార్,లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మీదగా ర్యాలీగా మంగళగిరి- తాడేపల్లి నగర పాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ ర్యాలీలో మురుగుడు లావణ్య కు అడుగడుగునా స్వాగతం లభించింది.నగరంలోని అన్ని వార్డులతో పాటు,మంగళగిరి మండలం,తాడేపల్లి మండల, దుగ్గిరాల మండలం నుండి మహిళలు,పార్టీ కార్యకర్తలు లావణ్య కు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు.ప్రచార రథం పై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ లావణ్య ముందుకు సాగారు.ర్యాలీ ప్రారంభం అయినప్పటి నుండి నగర పాలక సంస్థ కార్యాలయం వరకు పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా కనిపించారు. దారిపొడవునా వాయిద్యాలు, మేళతాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ జెండాలు పట్టుకొని జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ నడిచారు.మధ్యాహ్నం సమయంలో నగర పాలక సంస్థ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి(ఆర్ఓ) రాజకుమారి గణియా కి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మురుగుడు లావణ్య మాట్లాడుతూ నామినేషన్ ఘట్టానికి జనప్రవాహంలా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని తెలిపారు.ఎండను సైతం లెక్కచేయకుండా ర్యాలీలో పాల్గొన్నారని ఆనందం వ్యక్తం చేశారు.అభిమానం చూపిన ప్రజలకి రుణపడి ఉంటానని చెప్పారు.పేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో మేలు చేశారన్నారు.మరోసారి ఆయనను ముఖ్యమంత్రి గా చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ప్రజలు పూర్తి మద్దతు తమకే ఉందని,గెలుపోటములు ప్రజలే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. కనీసం నామినేషన్ వేయటానికి రాని లోకేష్ కు జనాదరణ కరువైందని అన్నారు.ఓటమి భయం పట్టుకోవటంతోనే లోకేష్ నామినేషన్ కి రాకపోవడానికి ప్రధాన కారణం అని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# నాగులేరుకు నీరు విడుదల చేయించండి సార్



కారంపూడి మేజర్ న్యూస్ : అసలే వేసవి కాలం ఒకవైపు మండుతున్న ఎండలు మరోవైపు ఇంకిపోయిన బుగర్భ జళలు, నాగులేరులో చుక్క నీరు లేక ఎడారిని తలపిస్తూ నాగులేరు పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు నీటి కోసం పాట్లు పడుతున్న పరిస్థితి ఒకవైపు పాతాళ గంగమ్మ పైకి రాక పసిడి వన్నేలిచ్చు పాలిచ్చు పశువులు సైతం నీటి కోసం కటాకటలాడుతున్న పరిస్థితి కారంపూడి మండలం లోని వాగు పట్టే గ్రామాలలో కనబడుతుంది. కలెక్టర్ సార్ జరా మా మీద దయ చూపి దక్షిణ కాశీగా పిలువబడే నాగులేరుకు నీరు విడుదల చేయించి తాగునీటి సమస్య నుండి మమ్మల్ని కాపాడా లని ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. ఇటీవల ఎన్ఎస్పి అధికారులు సాగర్ కుడి కాలు వకు నీరు విడుదల చేసినప్పటికి గతంలో సాగర్ ఆయకట్టకు కింద సిమెంట్ ఫ్లోరింగ్ చేయడం లోపల కట్ట వెంట సిమెంట్ పనులు చేయడంతో నీరు భూమిలోకి ఇంకోపోకుం డా ఉండడంతో సాగర్ జళాలు వచ్చిన కారంపూడి మండలంలోని కారంపూడి, పేటసన్నేగండ్ల, చింత పల్లి, వేపకంపల్లి, చినగార్లపాడు, పెద్దకొదమగుం డ్ల, గాదెవారిపల్లి అలాగే దాచేపల్లి మండలంలో పలు గ్రామాలు నాగులేరు పరివాహక గ్రామాలుగా ఉన్నాయి. ఈ గ్రామాలలో ఎక్కడ కూడా ఒకటిరెం డుచోట్ల తప్ప మిగిలిన చోట్ల చెరువులు లేకపోవ దంతో ప్రధానంగా ఈ గ్రామాలు నాగులేరునే నమ్ముకొని జీవించవలసిన పరిస్థితి. సాగర్ మెయిన్ కెనాల్ పక్కనే కారంపూడి వినుకొండ రోడ్డులో ఎస్ కే ఎఫ్ ఛానల్ ద్వారా గతంలో నాగులేరుకు నీరు విడుదల అయ్యేది. ఎస్ కే ఎఫ్ ఛానల్ రిపేర్ కు నోచుకోని ఏళ్లు గడుస్తున్న రిపేర్ చేయించడంలో నీటి పారుదల శాఖ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. పల్నాటి ఉత్సవాల సందర్భంలో సాగర్ మెయిన్ కెనాల్ కు ప్రొక్లేన్ ద్వారా చిన్న గండి కొట్టి ఎన్ ఎస్పి అధికారులు నీటిని విడుదల చేసేవారు. అలాగే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ స్పందించి నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి నాగులే రుకు నీరు విడుదల చేస్తే 15 గ్రామాలకు తాగు నీటి సమస్య పూర్తిగా పరిష్కారమై నాగులేరుకు నీరు విడుదల చేయడం వలన గ్రామాలలో ఇంకిపోయిన బోర్లు సైతం నీరు వచ్చే అవకాశం ఉండడంతో నాగులేరుకు నీరు విడుదల చేయిం చాలని జిల్లా కలెక్టర్ కు 15 గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సామాజిక పింఛన్ల పంపిణీ.ఇళ్ల వద్దనే జరగాలి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మే నెల 1,2వ తేదీలలో పెన్షనర్లకు సామాజిక పెన్షన్లు వారి ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ విజ్ఞప్తి చేస్తుంది. ఈనెల 19వ తేదీన గుంటూరులో జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తో పాటు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రాజనీతిశాస్త్ర పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ కొండవీటి చిన్నయసూరి, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ పూర్వ రిజిస్ట్రార్, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యవర్గ సభ్యులు ప్రొఫెసర్ ఎన్ .రంగయ్యలు ప్రసంగించారు. ఏప్రిల్ నెలలో పింఛన్ల పంపిణీలో అనేక లోపాలు జరిగాయని అనేకమంది వృద్ధులు మరణించారని మే నెలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని కచ్చితమైన ప్రణాళికను రూపొందించుకుని, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందిని, పంచాయితీ సిబ్బందిని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను ఉపయోగించుకుని 65లక్షల మంది పెన్షనర్లకు వారి వారి ఇళ్ల వద్దనే పింఛన్లు




ఇవ్వాలని కోరారు. వేడిగాలులు వీస్తూ ఎండలు విపరీతంగా ఉన్న నేటి పరిస్థితులలో తప్పనిసరిగా ఇళ్ల వద్దనే పింఛన్లు పంపిణీ చేయాలని కోరారు. అందరికీ పింఛన్లు ఇవ్వడానికి కావలసిన సొమ్మును ముందుగానే విడుదల చేయాలని కోరారు. ఏప్రిల్ నెలలో జరిగిన లోపాలు పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. ప్రతి గ్రామానికి నోడల్ ఆఫీసర్లను ముందుగానే నియమించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పింఛన్లు పంపిణీ విషయంలో ముందుగానే తగిన ప్రచారం కల్పించి, వృద్ధులలో ధైర్యాన్ని, నమ్మకాన్ని కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఆఖరి నిమిషంలో రాజీనామాలు చేసి అధికార పార్టీ తరఫున పోలింగ్ ఏజెం ట్లుగా కూర్చోవడానికి కొందరు వాలంటీర్లు సిద్ధమవుతున్నారని, అధికా ర పార్టీ నేతలు వారిని ప్రోత్సహిస్తు న్నారని తెలిపారు. వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగా పోలింగ్ బూతులలో కూర్చుని ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. కావున ఎట్టి పరిస్థితులలోను రాజీనామా చేసిన వాలంటీ ర్లను పోలింగ్ ఏజెంట్లుగా అనుమతించరా దని ఎన్నికల కమిషన్ కు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ విజ్ఞప్తి చేస్తుందని వివరించారు. రాజకీయ కార్యకలాపాలలో పాల్గొం టున్న ప్రభుత్వ సలహాదా రులు వ్యవహారంపై కూడా తక్షణ చర్యలు చేపట్టాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కోరుతుంది. సలహాదారులు పబ్లిక్ సర్వెంట్ గా ఉంటూ, ప్రభుత్వ వేతనాలు పొందుతూ రాజకీయ కార్యకలా పాలలో అధికార పార్టీ తరపున రాజకీయ ప్రచారం చేయడం వంటివి ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధమని వివరించారు.

# ఈ ఎన్నికలు అభివృద్ధి- అరాచకం మధ్య పోరాటం : జీవీ ఆంజనేయులు



వినుకొండ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు అభివృద్ధి - అరాచకం మధ్య పోరాటం అన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు. ఎటువైపు నిలబడాలో ప్రజలు వివేకంతో ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ పదేళ్ల ప్రయాణంలో తెలుగుదేశం - వైకాపా పాలన, ఈ రెండు ప్రభుత్వాల హయంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రాజెక్టులు, జీవనస్థితిగతులు, ధరలు వంటి అన్ని విషయాలు పరిగణలోకి తీసుకుని ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక బొల్లాపల్లి మండలం గరికపాడు వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి పెద్దఎత్తున చేరికలు జరిగాయి. 30 కుటుంబాలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి. వినుకొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో పాటు లావు రత్తయ్య, రాణి రుద్రమదేవి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ వైసీపీ ప్రభుత్వం ప్రజలను , వారి అవసరాల్ని కనీసం పట్టించుకోక పోవడం వల్లనే అయిదేళ్లలో రాష్ట్రంలో 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. వినుకొండ నియోజకవర్గాన్నే తీసుకుంటే ఇక్కడ అత్యంత వెనకబడిన బొల్లాపల్లి వైకాపా పాలన, ఎమ్మెల్యే బొల్లా నిరాదరణ వల్ల ఎంతో నష్టపోయిందన్నారు. ఇక్కడి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, సుగాలీలకు బొల్లా ఒక్క ఇల్లు గానీ మరుగుదొడ్డి గానీ ఇవ్వలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాయితీ రుణాలు ఇవ్వకపోవడం ఈ ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. అనంతరం మాట్లాడిన విజ్ఞాన్ విద్యా సంస్థల అధినేత లావు రత్తయ్య మంచి వ్యక్తులు, అందరికీ అందుబాటులో ఉండే జీవీ ఆంజనేయు లు, శ్రీకృష్ణదేవరాయలును ఆదరించాలని కోరా రు. చిన్న కష్టమొచ్చినా, పెద్ద కష్టమొచ్చినా ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉండి అండగా, రక్షణగా ఉంటారని పేర్కొన్నారు. ముస్లింలకు కూడా రక్షణగా నిలబడతారని జీవీ సమక్షంలో తనమాటగా చెబుతున్నా అన్నారు. మంచిని, ధర్మాన్ని, న్యాయాన్ని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. పురాణాలు, భగవద్గీత, బైబిల్ కూడా అదే చెబుతోందన్నారు. ఏ మత గ్రంథమైనా ధర్మం దగ్గరే ఆగిపోతుందని వ్యాఖ్యానించారు. ధర్మాన్ని రక్షించండి, మంచివాళ్లను ప్రోత్సహించండి, మంచి వాళ్లతో నడవాలని, మంచి వాళ్లతో స్నేహం చేస్తే ప్రజలకు, వారి బిడ్డలకు చాలామంచిదని అభిప్రాయపడ్డారు లావు రత్తయ్య. తర్వాత మాట్లాడిన విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ ఛైర్‌పర్సన్ రాణి రుద్రమదేవి తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో చేరిన అందరికీ అభినందనలు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఆ ప్రాజెక్టును పూర్తి చేసి పల్నాడు ప్రాంత ప్రజలకు అంకితం చేస్తారని హామీ ఇచ్చారు. జల్‌జీవన్ మిషన్ కింద రూ.500 కోట్లు నిధులు ఇప్పటికే తీసుకొచ్చారని అన్నారు. దానిలో భాగంగా ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత మంచినీరు సరఫరా చేస్తారని తెలిపారు. శ్రీకృష్ణదేవరాయలు చేసే పనిలో నీతి, నిజాయతీ ఉందనుకుంటే 10 మందికి చెప్పాలని మంచి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు మానుకొండ శివప్రసాద్, ఇంకా బొల్లాపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ కుటుంబ న్యాయం చేయాలి



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని సబ్ స్టేషన్లో మరమ్మతులు చేయు సందర్భంగా NTR కాలనీ మరియు GPR కాలనీ మధ్య లో వున్న 11 కె.వి లైన్ సప్లై లేదని కరెంట్ తీగ కట్ చేయాలని వెంకటకృష్ణాపురం సచివాలయం ఉద్యోగి, జేఎల్ఎం రాజేష్ ని స్తంభం పైకి ఎక్కించిన విద్యుత్ శాఖ అధికారులు. కరెంట్ షాక్ తగిలి సంఘటనా స్థలంలోని మృతి చెందిన రాజేష్.. రాజేష్ కుటుంబ న్యాయం చేయాలి అని కోరుతూ రాజేష్ ప్రార్థవ దేవం వద్ద ఆందోళన చేసిన కుటుంబ సభ్యులు ఈ విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ రాజేష్ ప్రార్థవాదేహమును సందర్శించి నివాళలు అర్పించి వారి కుటుంబ సభ్యులు చేస్తున్న ఆందోళన లలో పాల్గొని కుటుంబ సభ్యులులకు న్యాయం జరిగే వరకు ఆందోళన లో పాల్గొన్నారు. ఈ కార్యాలయంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాద భరితంగా ట్రాన్స్ ఫార్మర్



నూజెండ్ల మేజర్ న్యూస్: వెలుగులు విరజిమ్మే విద్యుత్తే ప్రాణాలు తీసే యమపాశంగా మారుతున్నది. విద్యుత్ ప్రమాదాలతో ప్రజలు మృత్యువాత పడే అవకాశం ఉంది.సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, సొంతంగా మరమ్మతులు తదితర కారణాలతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.మండలంలోని పాత చెరువుకొము పాలెం గ్రామంలో నివాసగృహల మధ్య విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదభరితంగా ఉంది. అయినా కూడా విద్యుత్ ఆధికారులు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎలాంటి రక్షణ లేకుండా ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్‌పై విద్యుత్‌శాఖ అధికారులు దృష్టి సారించి చేయాలని ట్రాన్స్‌ఫార్మర్ ని వేరే ప్రదేశానికి మార్చాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

# టీడీపీలోకి చేరికలు




వినుకొండ మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందు కొప్పుకొండ గ్రామం నుండి వైసీపీని వీడి టీడీపీలోకి 15 కుటుంబాలు చేరిక వీరిని వినుకొండ నియోజకవర్గ టిడిపి - జనసేన - బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాదినేని ఆంజనేయులు, మాజీ సర్పంచి పసుపులేటి నరసింహారావు మరియు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# విఐటీ - ఏపి విశ్వవిద్యాలయంలో విఐటీ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ప్రారంభం



తుళ్లూరు .మేజర్ న్యూస్ : వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ( వి ఐ టి టి ఈ ఈ2024 ) ఈనెల 19 -30 ఏప్రిల్ వరకు నిర్వహిస్తున్నారు. వెల్లూరు క్యాంపస్, చెన్నై క్యాంపస్, అమరావతి (ఆంధ్రప్రదేశ్) క్యాంపస్ మరియు భోపాల్ క్యాంపస్‌లలో అందించే బి. టెక్ ప్రోగ్రామ్‌లలో అడ్మిషన్ కోసం ప్రతి సంవత్సరం కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. దానిలో భాగంగా 19 తేదీ నుండి-30 ఏప్రిల్ వరకు వివిధ పరీక్షా కేంద్రాలలో ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని, తెలిపారు దేశవ్యాప్తంగా 125 నగరాలు మరియు విదేశాలలో 6 నగరాలలోని పరీక్ష కేంద్రాల నుండి విద్యార్థులు కంప్యూటరు ఆధారిత ప్రవేశ పరీక్షకు హాజరవుతారని, ఫలితాలు తాత్కాలికంగా, మే 3, 2024 న www.vit.ac.in వెబ్ సైట్ లో అందుబాటులో ఉంటాయని వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటా రెడ్డి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష 19 నుండి 30 ఏప్రిల్ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మూడు స్లాట్లలో నిర్వహిం చబడుతోంది. మొదటి స్లాట్ 9 గంటల నుండి 11.30 గంటల నుండి వరకు ., రెండవ స్లాట్ 12.30 గంటల నుండి వరకు 3 గంటల వరకు మరియు మూడవ స్లాట్ 4 గంటల నుండి వరకు 6.30 గంటల వరకు నిర్వహిస్తామని, ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం విజయవాడ మరియు గుంటూరు నుండి బస్సులు ఏర్పాటు చేశామని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదుగంటి తెలిపారు. 1 లక్ష ర్యాంకులోపు సాధించిన విద్యార్థులు బి.టెక్‌లో ప్రవేశానికి ఆన్లైన్ కౌన్సెలింగ్‌లో పాల్గొనడానికి అర్హులు. ఈ కౌన్సెలింగ్ షుమారుగా 3 మే నుండి 10 జూన్, 2024 వరకు ర్యాంకుల ఆధారంగా వివిధ దశలలో నిర్వహించబడుతుంది. మొదటి దశ కౌన్సెలింగ్ (ర్యాంక్ 1-20,000 వరకు) 7 -8 మే 2024 వరకుబీ రెండవ దశ కౌన్సెలింగ్ (ర్యాంక్ 20,001 -45,000 వరకు ) 18 మే నుండి 19 మే 2024 వరకు మూడవ దశ కౌన్సెలింగ్ (ర్యాంక్ 45,001- 70,000 వరకు) 29 మే నుండి 30 మే 2024 వరకు నాల్గవదాశ కౌన్సిలింగ్ (ర్యాంక్ 70,001-1,00,000 వరకు ) 9 జూన్ నుండి 10 జూన్ 2024 వరకుబీ 1 లక్ష కంటే ఎక్కువ ర్యాంక్ సాధించిన దరఖాస్తుదారులు విఐటీ - ఏపి విశ్వవిద్యాలయం మరియు విఐటీ భోపాల్‌లలో ప్రవేశానికి అర్హులు. ఈ విద్యార్థుల కోసం 5వ దశ కౌన్సెలింగ్ 10 జూన్ తరువాత నిర్వహించబడుతుందని, మరిన్ని వివరాలకు www.vit.ac.in వెబ్ సైట్ ను సందర్శించవలసిందిగా విశ్వ విద్యాలయ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిషన్స్) డాక్టర్ ఎ జాన్ ప్రదీప్ తెలియచేసారు

# 75త్యాల్లూరు హైస్కూల్లో వాటర్ బెల్



పెదకూరపాడు మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా,75త్యాల్లూరు జడ్ పి హైస్కూల్లో విద్యార్థులకు చల్లని మినరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు హెచ్ ఎం అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి,పి సీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి తెలిపారు.వేసవి దృష్ట్యా ఉన్నతాధికారుల సూచనల మేరకు వాటర్ బెల్ సమయం కేటాయించినట్లుతెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థుల్లో డి హైడ్రేషన్ నివారణకు చల్లని నీరు ఉపయోగకరమని వారు తెలిపారు.సాధారణ నీటికంటే చల్లనినీరు త్రాగడానికి విద్యార్థులు ఇష్టపడుతున్నందున పేరెంట్స్ కమిటీ సహకారంతో కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాట్లు చేశారని ఉపాధ్యాయులు తెలిపారు.

# ఇంటింటి టీడీపీ ప్రచారం



నూజెండ్ల మేజర్ న్యూస్: మండలంలోని రాముడుపాలెం గ్రామంనందు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఉమ్మడి పథకాల గురించి వివరిస్తు వారి సమస్యలు తెలుసుకుంటున్న వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వాయకర్త ఇంచార్జ్ కొంజేటి నాగశ్రీను రాయల్ మరియు వినుకొండ నియోజకవర్గ టీడీపీ - జనసేన- బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు తనయుడు గోనుగుంట్ల హరీష్ బాబు అలాగే ఈ కార్యక్రమంలో టీడీపీ - జనసేన - బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీలో చేరిన కాశిపాడు టిడిపి కార్యకర్త



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు మండలం కాశిపాడు చెందిన టీడీపీ కార్యకర్త దుంపల పెద్ద కోరివీరయ్య వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.

# వైఎస్సార్సీపీలో చేరిన అచ్చంపేట టీడీపీ కార్యకర్తలు



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీలో చేరికలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చి.. ఎంతోమంది వైఎస్సార్సీపీలో చేరుతున్నారు. అచ్చంపేట మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు సందిపోగు బాబు ,సందిపోగు జానయ్య, సందిపోగు ఏసుబాబు, సందిపోగు మెరిబాబు. తదితరులు వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం అందరూ కలసి పనిచేయాలని సూచించారు. వైఎస్సార్సీపీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానని.. ఎవరికి ఏ అవసరమొచ్చినా.. తాను ఉన్నాననే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు.

# శ్రీ నాగమల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



వినుకొండ మేజర్ న్యూస్: మండలంలోని శ్రీ భ్రమరా టౌన్ షిప్ జెనిత్ సిటీలో గంగ భ్రమరాంబ సమేత శ్రీ నాగమల్లేశ్వర స్వామి, గణపతి, కాలభైరవ ,నవగ్రహ, వీరభద్ర, భద్రకాళి, వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి , అభయ ఆంజనేయ స్వామి, ధ్వజ, ఆలయ గోపర శిఖర యంత్ర, విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం నుండి గుండేపూడి నాగరాజ శేఖర శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మహోత్సవలు జరుగుతు న్నాయి. మొదటిరోజు వేద పండి తులు గణపతి పూజ, కంకణ, దీక్షా ధారణ, యాగశాల ప్రవేశం, దేవతా విగ్రహాల జలాధివాసం, అగ్ని ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమాలలో శ్రీ భ్రమరా టౌన్షిప్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి గళ్ళ రామచంద్ర రావు, గుంటూరు పశ్చిమ ఉమ్మడి %మీూా%అభ్యర్థి గళ్ళ మాధవి, భ్రమరా టౌన్షిప్ డైరెక్టర్ లక్ష్మీపతి రాజు, శ్రీ భ్రమరా అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ సుజిని రామ్మోహన్ రావు, డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ సర్కిల్ వ్యవస్థాపకులు డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య ,అచ్యుత గురునాథం దంపతులు పాల్గొన్నారు.

# పేదల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్సీపి శాసనసభ అభ్యర్థిగా ఈనెల 25వ తేదీన నామినేషన్ వేసున్నానని ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో హాజరై జయప్రదం చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు నాయకులను కలిసి వివరిస్తున్నారు. శుక్రవారం రూరల్ మండల పరిధిలోని ఫణిదం గ్రామంలో ఆయన పర్యటించారు. కీలక నాయకుల నివాసాలకు వెళ్లి వారితో భేటీ అయ్యారు. మాజీ ఏఎంసీ చైర్మన్ పంచుమర్తి అప్పారావు, సర్పంచ్ వేమవరపు బుల్లిబాబు, ఎంపీటీసీ సభ్యులు భూపతి, ఫణిదం సొసైటీ చైర్మన్ బొడ్డు నాగేశ్వరావు , పార్టీ క్రియాశీలక నాయకులు కూనిపూడి సైమన్ , ముస్లిం నాయకుడు నబీ ల నివాసాలకు కలిశారు. అనంతరం ఎస్టీ కాలనీ ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ధర్మబద్ధమైన పరిపాలనను అందించానన్నారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. వేధింపులు , వ్యక్తిగత సాధింపులు లేకుండా అన్ని వర్గాలకు ప్రశాంతమైన వాతావరణాన్ని అందించానన్నారు. గత పరిపాలనతో భీరీజు వేసుకొని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఇక్కడ నన్ను , నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ గెలిపించాలని అంబటి అభ్యర్థించారు. రానున్న ఎన్నికలు ఎంతో కీలకమైనవని, పేద వర్గాల భవిష్యత్తులను నిర్ణయించే వన్నారు. గ్రామాల్లోని క్రియాశీలక నాయకులు ఓటర్లను చైతన్యం చేసి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు ,రాష్ట్ర రైతు సంఘ మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు

# కోలహాలంగా శ్రావణ్ కుమార్ నామినేషన్



తాడికొండ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తమ నామినేషన్ను దాఖలు చేశారు. తన మద్దతుదారులతో అడ్డరోడ్డు సెంటర్‌కు చేరుకున్నారు. అడ్డరోడ్డు నుండి స్థానిక మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. శ్రావణ్ కుమార్‌తో బిజెపి ,జనసేన, ఎమ్మా ర్పీఎస్ నాయకులు జత కలిశారు. తమ నామినేషన్ ఎన్నికల అధికారి ఎం గంగరాజుకు అందజేశారు. దారి పొడవునా జై తెలుగుదేశం ,జై బిజెపి ,జై ఎమ్మార్పీఎస్, జై జనసేన అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పి .చంద్రశేఖర్, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు కంతేటి బ్రహ్మయ్య , ఎమ్మార్పీఎస్ నాయకులు కూచిపూడి సత్యం మాదిగ, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి తాపాన్ని తీరుస్తున్న మజ్జిగ చలివేంద్రాలు



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : వేసవి తాపాన్ని తగ్గించేందుకు మంచినీటి ,మజ్జిగ చలివేంద్రాలు దోహదపడతాయని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు, వైయస్సార్ సిపి నియోజకవర్గ అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. గురువారం పట్టణంలోని గడియార స్తంభం దగ్గరలో శ్రీ సత్య కార్తికేయ జ్యూయలర్స్ అధినేత కొత్త రామకృష్ణ ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ రామకృష్ణ సేవలు పట్టణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడు తున్నా యన్నారు. అనంతరం మంత్రి అంబటి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ కృష్ణ మంత్రిని ఘనంగా సత్కరించి కృత జ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం లో పట్టణ ప్రజాప్రతినిధులు , వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు తదితరు లున్నారు.

# సంక్షేమ సారథి జగన్



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : వివక్షత లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి, గడప వద్దనే సంక్షేమాన్ని, సుపరిపాలను అందించిన సంక్షేమ ,సంస్కరణల రథసారథి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు సతీమణి, మహిళా నాయకురాలు అంబటి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం పట్టణంలో ని 04 వ వార్డులో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఒక్కడు పేదల వైపు నిలబడితే కూటమి నేతలు పెత్తందారులకు అండగా నిలిచారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గెలిస్తే సంక్షేమ పథకాలు కొనసాగవని , చంద్రబాబు నాయుడు ఇచ్చే హామీలను ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరని విజయలక్ష్మి పేర్కొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందిస్తూ, ఫ్యాను గుర్తుకు ఓటు వేయమని కోరుతున్నారు. సత్తెనపల్లిలో అంబటి రాంబాబును, నరసారావు పేట పార్లమెంటులో అనిల్ కుమార్ యాదవ్ ను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మహిళ నేతలు అందరూ కలిసికట్టుగా వార్డుల్లో పర్యటించడంతో విశేష స్పందన లభిస్తోంది. స్థానికులతో మాట కలిపి నియోజకవర్గంలో జరిగిన ప్రశాంతమైన ,మంచి పరిపాలనను స్థానికులకు వివరిస్తున్నారు. పింఛన్ లబ్ధిదారులను , వృద్ధులను పలకరించి అధైర్య పడకండి అని, రానున్నది సంక్షేమ ప్రభుత్వమేనని మీ ఇంటికే మళ్ళీ పెన్షన్ వస్తుందని భరోసా ఇస్తున్నారు. మేలు జరిగిందని నమ్మితే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మీ బిడ్డ జగన్ను గెలిపించు కోవాలని వారిని కోరుతున్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా నాయకురాలు డాక్టర్ గీతా హసంతి , పలువురు కౌన్సిలర్లు మహిళా నేతలు వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# రామచంద్రారెడ్డిని గెలిపించుకుందాం : బండ్ల మహేష్



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గ ఇండియా కూటమి అభ్యర్థి యరమల రామచంద్రారెడ్డిని గెలిపించుకుందామని సిపిఎం నాయకులు బండ్ల మహేష్ అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఇండియా కూటమి ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తామిచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. ముఖ్యంగా మహిళలకు మహాలక్ష్మి పథకం, రుణమాఫీ, రూ.5 లక్షలతో ఇల్లు నిర్మాణం, కేజీ టు పీజీ ఉచిత విద్య వంటి పథకాలను తప్పక అమలు చేస్తామన్నారు. అనంతరం ఇండియా కూటమి నాయకులు బండ్ల మహేష్, అబ్రహం లింకన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇండియా కూటమి నాయకులందరూ నియోజకవర్గంలో రాంచంద్రారెడ్డిని గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాదె పుల్లారెడ్డి, గజ్జల చెన్నకేశవ, నాగేటి ఏడుకొండలు, షేక్ బాబు, కోటేశ్వరరావు, వంగపాటి నాగరాజు, గౌరీ ప్రసాద్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కొండలు, ఆదిరాల అభి పలువురు పాల్గొన్నారు.

# భాష్యం ప్రవీణ్, సతీమణి భాష్యం లావణ్య నామినేషన్లు దాఖలు



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు నాగమల్లేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్వో కార్యాలయానికి భాష్యం ప్రవీణ్ కుటుంబసభ్యులు వచ్చారు. కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య రిటర్నింగ్ అధికారికి ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. రిటర్నింగ్ అధికారికి కూటమి అభ్యర్థి ప్రవీణ్ తరఫున నామ పత్రాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అత్తిమల్ల రమేష్, భాష్యం నవీన్, లాయర్ సరిపూడి నాగేశ్వరావు , భాష లావణ్య, ఏటుకూరి రత్న తదితరులు ఉన్నారు.

# ఎవరెస్టు శిఖరంపై చంద్రబాబు జెండా ఆవిష్కరణ



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి టీడీపీ నేత పులి చిన్న తన అభిమానాన్ని చాటుకున్నారు వినూత్నంగా ప్రపంచ స్థాయిలో గుర్తుండిపోయేలా తన అభిమాన నాయకుడు ,ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకుని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరం చంద్రబాబు తో తాను దిగిన జెండాను ఆవిష్కరించారు చంద్రబాబుఅభిమానిగా జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు పులి చిన్న వెల్లడించారు. ఈ సందర్భంగాతాడికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మరియు అమరావతి దళిత జేఏసీ నాయకులు పులిచిన్న శనివారం విలేకరులతో మాట్లాడుతూతను చిన్నప్పటి నుంచి ఎంతగానో అభిమానిస్తూ ,ప్రేమిస్తూ ,నిత్యం తనకోసం ఒక సైనికుడిలా పోరాడుతూ ,తనను ఆరాధ్య దైవంగా కొలుస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వస్తుందని ,తమ అభిమాన నాయకుడికి వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలన్న ఉద్దేశంతో ప్రపంచంలోనే ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించాలని నిర్ణయించుకున్న ఉపేంద్ర అనే వ్యక్తికి తనవంతు కృషి చేసి అండగా నిలిచారు అని తెలిపారు

# వాసవిక్లబ్,గాంధీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ, గాంధీ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరాం మెడికల్ కాలేజీ సహకారంతో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పట్టణంలోని వాసవి వయో వృద్ధాశ్రమంలో జరిగిన నేత్ర వైద్య శిబిరంలో 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిలో శుక్లం ముదిరిన 60 మంది కంటి రోగులను ఆపరేషన్ నిమిత్తం నంద్యాల శాంతిరాం వైద్యశాలకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, గాంధీ క్లబ్ అధ్యక్షులు చందోలు నాగేశ్వరావు మాట్లాడుతూ కంటి ఆపరేషన్ చేయించుకునేవారు తప్పసరిగా ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు తీసుకొని వైద్యశాలకు వెళ్లాలని కోరారు. ప్రతి ఒక్కరు వైద్యులు సలహాలు తీసుకొవాలని కోరారు. ఈ శిబిరంలో నిర్వాహకులు పోలిశెట్టి పిచ్చయ్య, మేడం నాగేశ్వరావు, చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజ్ కుమార్, తిరివీధుల వెంకట నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.


# వాసవిక్లబ్,గాంధీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ, గాంధీ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరాం మెడికల్ కాలేజీ సహకారంతో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పట్టణంలోని వాసవి వయో వృద్ధాశ్రమంలో జరిగిన నేత్ర వైద్య శిబిరంలో 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిలో శుక్లం ముదిరిన 60 మంది కంటి రోగులను ఆపరేషన్ నిమిత్తం నంద్యాల శాంతిరాం వైద్యశాలకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, గాంధీ క్లబ్ అధ్యక్షులు చందోలు నాగేశ్వరావు మాట్లాడుతూ కంటి ఆపరేషన్ చేయించుకునేవారు తప్పసరిగా ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు తీసుకొని వైద్యశాలకు వెళ్లాలని కోరారు. ప్రతి ఒక్కరు వైద్యులు సలహాలు తీసుకొవాలని కోరారు. ఈ శిబిరంలో నిర్వాహకులు పోలిశెట్టి పిచ్చయ్య, మేడం నాగేశ్వరావు, చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజ్ కుమార్, తిరివీధుల వెంకట నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పు, పశ్చిమ సెగ్మెంట్లలో బీఎస్పీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు



గుంటూరు, మేజర్ న్యూస్ : బహుజన్ సమాజ్ పార్టీ గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి గూడవల్లి. మణి కుమారి , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి చిరతగండ్ల . వాసు శుక్రవారం బీఎస్పీ పార్టీ తరపున గుంటూరు నగర కమిషనర్ చేకూరి కీర్తి కి నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో జై భీమ్ అధ్యక్షులు నీలాంబరం భగత్ సింగ్ గారు బహుజన్ సమాజ్ పార్టీ సిటీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నేపల్లి .శ్యామ్, భూత్ ఏజెంట్ జాన్ , బహుజన సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ బంగ్లా వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## రూ.1.91 లక్షల నగదు సీజ్

గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన తనిఖీలలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 2280 విలువ గల 3.06 లీటర్ల లిక్కర్ , మంగళగిరి నియోజకవర్గ పరిధిలో రూ. 3,20,700/- ల నగదు తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.1,91,000/- ల నగదు సీజ్ చేయడం జరిగింది. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో ఏప్రిల్ 19 వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.2,24,28,410 /- ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేయటం జరిగింది.

## సత్తెనపల్లి నియోజకవర్గంలో ఒక నామినేషన్ దాఖలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు - 2024 కు సంబంధించి జిల్లాలో రెండవ రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా ప్రారంభం అయ్యింది. పల్నాడుజిల్లా, 98-సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా షేక్ దరియావలి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. 98-సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి 1 సెట్ నామినేషన్ పత్రాలను సత్తెనపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మురళీ కృష్ణ కి అందజేసిన షేక్ దరియావలి. ఎన్నికల సిబ్బంది నామినేషన్ను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప రిటర్నింగ్ అధికారి. నామినేషన్ స్వీకరించారు.

## టీ టైం చిట్ చాట్ లో ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : పట్టణంలోని జానపాడు రోడ్ లో ఉదయాన్నే టీ స్టాల్ లో, టిఫిన్ సెంటర్ లను సందర్శించి వారితో పిచ్చాపాటిగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడారు.సరదాగా టీ స్టాల్ లో టీ కలిపి అందరికీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని మరో 6 నెలల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ఈరోజు ఉదయం పట్టణంలోని జానపాడు రోడ్డు నందు పట్టణ ఆర్యవైశ్యులు,ప్రజలతో మమేకమై పట్టణ అభివృద్ధి గురించి చర్చిస్తూ పట్టణ బైపాస్ పూర్తి,మెయిన్ రోడ్డు వెడల్పు చేసిన తరువాత ఎలా ఉంది అంటూ అడిగి తెలుసుకొని,రానున్న కాలంలో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని తెలిపారు.

## రంగస్థల కళాకారులకు వై.కె. నాగేశ్వరరావు స్మారక పురస్కార ప్రదానం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై సారిపల్లె కొండలరావు సారథ్యంలో యువకళావాహిని ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు వై.కె. నాగేశ్వరరావు తృతీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పలువురు రంగస్థల కళాకారులకు వై.కె. నాగేశ్వరరావు స్మారక పురస్కా ర ప్రదాన సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ అధ్యక్షుడు లంకా లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.యస్. బి.జి. పార్థసారధి, 4వ అదనపు జిల్లా జడ్జి ఆర్. శరత్ బాబు, పోక్స్ కోర్టు న్యాయమూర్తి కె. సీతారామ కృష్ణారావు, బార్ కౌన్సిల్ మెంబర్ వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, రామరాజు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, ఆలయ కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, కార్యదర్శి వి. మల్లి కార్జునరావు, బొప్పన నరసింహారావు, యం.ఏ. హమీద్, డి. తిరుమ లేశ్వరరావు లు పాల్గొని పురస్కారాలను సుమధుర ప్రదాన కార్యదర్శి భాస్కరశర్మ, ప్రముఖ రంగస్థల నటి, దర్శకురాలు అమృతవర్షిణి, ప్రముఖ రంగస్థల నటుడు, రచయిత, దర్శకుడు చెరుకూరి సాంబశివరావు, ఆలాపన అధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వరరావు, ప్రముఖ రంగస్థల నటులు పి. రంగనాయకులుకు వై.కె. నాగేశ్వరరావు పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభానంతరం యంగ్ థియేటర్స్ ఆర్గనైజేషన్ విజయవాడ వారు మాడభూషి దివాకరబాబు రచనకు వి. భాగ్యశశిధర్, దర్శకత్వం వహించిన ఒన్ ప్లస్ ఒన్ నాటిక ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి - మాజీ మంత్రి "కన్నా" పిలుపు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం జరిగిన సత్తెనపల్లి రూరల్ మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో "కన్నా" పాల్గొని మాట్లాడారు. ఈనెల 22వ తేదీన జరగనున్న నామినేషన్ ప్రక్రియకు అందరూ సమాయత్తంకావాలని ఆయన సూచించారు. రాబోయే ఎన్నికల కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలనీ.అలాగే ప్రతి బూత్ ఇంచార్జి, ప్రతి నాయకుడు గ్రామంలో అందరిని సమన్వయం చేసుకుంటూ... ప్రతి గడప- గడపకి సూపర్ సిక్స్ పథకాలు అందరికీ వివరించాలి. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ఏం అభివృద్ధి చేస్తామో...ప్రజల్లోకి తీసుకువెళ్లాలని... కలిసికట్టుగా పనిచేస్తే విజయం మన దేనన్నారు. గత ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం పేరుతో ఎంత సొమ్ము దోచుకున్నారో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే. 22వ తారీకు నామి నేషన్ కు తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలి రావాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో.. సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి బీసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ గౌతు లచ్చన్న 18వ వర్ధంతిని నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లి పోలేరమ్మ గుడి దగ్గర బీసీ సంఘ నాయకుడు ఉప్పాల విజయ్ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 18 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సర్దార్ గౌతు లచ్చన్న మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపుతో విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న పోరాట యోధుడు అని అన్నారు. 1930 సంలో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపుకు ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఉద్యమాన్ని నడిపాడన్నారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశాడన్నారు. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగువర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమం లో. తుళ్ళూరి నరసింహరావు, కంటు వెంకట రామయ్య, తుళ్ళూరి శివ రామ కృష్ణ ,కోమర పాపారావు, ప్రత్తిపాటి హరేకృష్ణ, జల్లెడ రాములు, పిక్కల శివ, ఉప్పాల గోవిందమ్మ, చింకా అంకమ్మరావు, తుళ్ళూరి బాల చెన్నయ్య, ఆరేపల్లి పెద్ద బాబు, తుళ్ళూరి రమేష్ బాబు,బి కమలాకర్, షేక్ చిన్న షరీఫ్, తుళ్ళూరి అర్జున్ రావు, బైలడుగు కృష్ణంరాజు,చింతపల్లి లాజర్, పి. రత్తయ్య, కుమ్మరి దస్తగిరి, గుంటూరు గోవిందు, గొట్టం వెంకటేష్, చావల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## యుటీఎఫ్,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్



పిడుగురాళ్ల, మెజర్ న్యూస్ : యుటిఎఫ్,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న పాలీసెట్ ఉచిత శిక్షణ తరగతులు -లయోలా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ఈ.వంశీకృష్ణ.యుటిఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులు విజయవంతంగా 18వ రోజు చేరుకున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఈ.వంశీకృష్ణ ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఈ శిక్షణ తరగతులను వినియోగించుకొని పరీక్షల్లో విజయవంతం కావాలని కోరారు, ఈ శిక్షణ తరగతులకు 25 సంవత్సరాల అనుభవం గల ఉపాధ్యాయులను యుటిఎఫ్ వారు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ శిక్షణా తరగతులకు కోఆర్డినేటర్ డి . శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో యుటిఎఫ్,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 150 కి పైగా విద్యార్థులు ఈ శిక్షణా తరగతులను వినియోగించుకుంటున్నారన్నారు. ఉచిత శిక్షనే కాకుండా ఉచిత మెటీరియల్స్ కూడా విద్యార్థులకు అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కాసిం పేరా,యుటిఎఫ్ జిల్లా నాయకులు జమాల్, చంద్రశేఖర్, ఎం వి సాంబశివరావు,మండల కార్యదర్శి షేక్ ఫిరోజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోటా సాయికుమార్ పాల్గొన్నారు.

# వాసవిక్లబ్,గాంధీక్లబ్ వాసవీ క్లబ్బుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



మాచర్ల మేజర్ న్యూస్: నంద్యాల శాంతిరాం మెడికల్ కాలేజీ వారి సహకారంతో మాచర్ల వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ, గాంధీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పట్టణంలోని వాసవి వయో వృద్ధాశ్రమంలో జరిగిన నేత్ర వైద్య శిబిరంలో 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిలో శుక్లం ముదిరిన 60 మంది కంటి రోగులను ఆపరేషన్ నిమిత్తం నంద్యాల శాంతిరాం వైద్యశాలకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, గాంధీ క్లబ్ అధ్యక్షులు చందోలు నాగేశ్వరావు మాట్లాడుతూ కంటి ఆపరేషన్ చేయించుకునేవారు తప్పసరిగా ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు తీసుకొని వైద్యశాలకు వెళ్లాలని కోరారు. ప్రతి ఒక్కరు వైద్యులు సలహాలు తీసుకొవాలని కోరారు. ఈ శిబిరంలో నిర్వాహకులు పోలిశెట్టి పిచ్చయ్య, మేడం నాగేశ్వరావు, చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజ్ కుమార్, తిరివీధుల వెంకట నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# 6వ రోజుకి చేరిన గుంటూరు తూర్పు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ ప్రజా దీవెన పాదయాత్ర



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య : శుక్రవారం గుంటూరు 2వ వార్డ్ ఇజ్రాయిల్ పేట్, వెంకట్రావుపేట రాజు హోటల్ సెంటర్ మీదగా సాగిన ప్రజా దీవెన పాదయాత్ర లో టిడిపి,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ ప్రతి గడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేస్తూ సూపర్ సెక్స్ పథకాలను వారికి వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు కార్యక్రమంలో నసీర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ చేతకాని పాలనతో ప్రజలకు ప్రజలు అనేక కష్టాలను అనుభవిస్తున్నారని సీఎం జగన్మోహన్ రెడ్డి అసమర్థత ఎమ్మెల్యే ముస్తఫా చేసిన దోపిడీలు అరాచకాలను గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలు ఓటు వేసే ముందు గుర్తుపెట్టుకోవాల న్నారు. గుంటూరు తూర్పు ప్రజల అభివృద్ధి భావి భవిష్యత్తు కావాలంటే దోపిడీ దౌర్జన్యాలతో విర్రవీగుతున్న ఈ రాక్షస వైసిపి నాయకులకు గుణపాఠం చెప్పాలని పిలుపుని చ్చారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెంది భావితరాల భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు సీఎం అయితే సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలుగుతారన్నారు. గుంటూరు తూర్పు వైసీపీ ఎమ్మెల్యే ఏనాడో ప్రజలను గాలికి వదిలేసాడని ఇప్పుడు తనకు ఓట్లు రావని తెలిసి తన కూతురిని టికెట్ తెచ్చుకొని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు గుంటూరు ప్రజలు తన మాయ మాటలు నమ్మే పరిస్థితిలో లేరని వారు కచ్చితంగా తెలుగుదేశం పార్టీని గెలిపించాలని డిసైడ్ అయ్యారని అన్నారు. ప్రజలందరూ వారి ఓటును ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ కి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ జెబి , క్లస్టర్ అన్వర్, కార్పొరేటర్ పోతురాజు సమత కార్పొరేటర్ అభ్యర్థిలు బేళ్ళ వెంకటేశ్వరరావు, కనకారావు, జనసేన వీర మహిళా అధ్యక్షురాలు,పాకనాటి రమాదేవి,రాత్తయ్య, బాబు,మహేష్, కోటి, జానీ, మొవ్వ శైలజ,దాసు,జనసేన నాయకులు, మహంకాళి శ్రీను,నాని,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

పెదకాకాని మేజర్ న్యూస్: పెదకాకాని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఒక నిండు ప్రాణం శుక్రవారం బలైపోయింది సేకరించిన వివరాల ప్రకారం పెదకాకాని మండల విద్యుత్ శాఖ ఏఈ గా పనిచేస్తున్న బత్తుల శ్రీనివాసరావు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సిబ్బందిని ఇబ్బందుల గురిచేస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తూ మోనార్కగా ప్రవర్తిస్తూ నేడు సహ విద్యుత్ ఉద్యోగి ప్రాణాలు పోవడానికి కారణమయ్యాడు ఎంతో ప్రమాదంతో కూడుకున్న విద్యుత్ పనులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాల్సి ఉండి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించి విద్యుత్ సరఫరా ఉన్న ఫీడర్ కు ఉన్న వైర్ ను కట్ చేసుకుని తీసుకొని రావలసిందిగా పురమాయించడంతో ఎల్ ఐ రంగారావు లైన్ మాన్ వలి, మస్తాన్, వెంకట కృష్ణాపురం సచివాలయం ఉద్యోగి జేఎల్ఎం రాజేష్ పని ప్రదేశానికి వెళ్లారు క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరా ఉన్నది లేనిది వెరిఫై చేయాల్సిన ఎల్ఐ రంగారావు నిర్లక్ష్యంగా విద్యుత్ సప్లై ను పరిశీలించకుండా రాజేష్ ని పోల్ పైకి ఎక్కించడంతో అప్పటికే 11 కెవి లైన్ లో సప్లై ఉండడంతో రాజేష్ తీవ్ర విద్యుత్ ఘాతానికి గురై పోల్ పై నుండి కింద పడ్డాడు వెంటనే



హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్యులు పరీక్షించగా అప్పటికే రాజేష్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు దీంతో విషయం తెలుసుకున్న ఏఈ బత్తుల శ్రీనివాసరావు జరిగిన సంఘటనను పక్కదారి పట్టించడానికి తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకోవటానికి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడానికి ప్రయత్నం చేశారు విషయం స్థానికులకు మృతుని కుటుంబ సభ్యులకు తెలియడంతో సంఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు అధికారులు జరిగిన సంఘటన బాధ్యతను ఒకరిపై ఒకరు చెప్పుకోవడం తో స్థానికులు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు ఉన్నతాధికారులు వచ్చి వివరణ ఇవ్వనిదే మృతదేహాన్ని కదిలించేది లేదని అధికారులను నిర్బంధించారు విషయం తెలుసుకున్న విద్యుత్ ఉన్నతాధికారులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన సంఘటన పై విచారణ మొదలెట్టారు అప్పటికే సంఘటనా స్థలానికి చేరుకున్న పెదకాకాని పోలీసులు మృతుని బంధువుల నుండి వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు పెదకాకాని సబ్ స్టేషన్లో మరమ్మతులు చేయు సందర్భంగా %చీ=% కాలనీ %ఱ=% కాలనీ మధ్య లో వున్న 11 కె.వి లైన్ సప్లై లేదని కరెంట్ తీగ కట్ చేయాలని వెంకటకృష్ణాపురం సచివాలయం ఉద్యోగి జేఎల్ఎం రాజేష్ ని విద్యుత్ శాఖ అధికారులు స్తంభం పైకి ఎక్కించడంతో కరెంట్ షాక్ తగిలి సంఘటనా స్థలంలోని మృతి చెందిన రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలి అని కోరుతూ పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ రాజేష్ ప్రార్థవాదేహమును సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులు చేస్తున్న ఆందోళనలో పాల్గొని సంఘీభావం తెలిపారు



# ఈ నెల 23న అంబటి మురళి నామినేషన్

పొన్నూరు మేజర్ న్యూస్ : ఈనెల 23న పొన్నూరు అసెంబ్లీ స్థానానికి వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23న ఉదయం 6 గంటలకు నంబూరు గ్రామము నుండి భారీ ర్యాలీగా బయలుదేరి పెదకాకాని తక్కెళ్ళపాడు నాయకులు కార్యకర్తలతో కలిసి నారాకోడూరు చేబ్రోలు మీదుగా పొన్నూరుకు చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఆయా ప్రాంతాలలోని కార్యకర్తలు నాయకులు ర్యాలీలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు వైఎస్ఆర్సిపి నాయకులు బొద్దులూరు రంగారావు, బొనిగల వేణు ప్రసాద్, ప్రసాద్ రావు, డాక్టర్ ఎన్ రూత్ రాణి, దాసరి నారాయణరావు, షేక్ నాజర్, షేక్ సైఫుల్లా, షేక్ మహబూబ్, మాము కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22,24 తేదీలలో భారీ ర్యాలీతో రెండు ప్రధాన పార్టీల నామినేషన్లు

మాచర్ల మేజర్ న్యూస్ : మాచర్ల నియోజకవర్గ . వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు ఈనెల 22,24 తేదీల్లో మరోసారి భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల అనుమతి మేరకు వైఎస్ఆర్సిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి 22వ తేదీ, కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి 24వ తేదీన భారీ ర్యాలీతో నామినేషన్ వేసేందుకు అనుమతి ఇవ్వడంతో వారు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ రెండు ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లను అధికారులు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారు.ఆరెండు రోజుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పట్టణంలో 144 సెక్షన్ అమలు చేస్తూ వ్యాపార సంస్థలను మూసేయిస్తున్నారు. ఇప్పటికే పోలీసులు మైకుల ద్వారా పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. తొలుత 18వ తేదీన . జూలకంటి బ్రహ్మారెడ్డి తమ నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి పంపించారు. మరో నామినేషన్ పత్రాన్ని శుక్రవారం ఆయన స్వయంగా వెళ్లి రిటర్నింగ్ అధికారి శ్యాం ప్రసాద్ కు అందజేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరో నామినేషన్ను 22వ తేదీన వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.ఇలా ఎవరి బలం వారు నిరూపించుకునేందుకు వారు సిద్ధమవుతున్నారు.

# బిసి కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తున్నాము



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధికంగా బీసీ ల మీద దాడులు జరిగాయి అని, ఇటువంటి కక్షసాధింపుదారుల నుండి బిసిలను చట్టపరంగా రక్షణ కల్పించటం కోసం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో "ప్రత్యేక రక్షణ చట్టం" తెస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి పేర్కొన్నారు. శుక్రవారం 19వ డివిజన్ నల్లచెరువు లో గళ్ళా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ...ఆనాడే రాజకీయంగా, ఆర్థికంగా, సామాజిక పరంగా బీసీలను ముందుకు తీసుకోచ్చి చదువుకున్న బీసీ యువకులను శాసనసభ్యులుగా మంత్రులుగా చేసిన పార్టీ తెలుగుదేశం....ఆనాడు బీసీలకు స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే దాన్ని ఈ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించి 10 శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో జగన్ రెడ్డి అవకాశాన్ని కోతపెట్టాడు.నా ఎస్సీలు,నా బీసీలు, నా మైనారిటీలు అని అంటున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం , గత టిడిపి ప్రభుత్వంలో బలహీన వర్గాల కోసం తీసుకొచ్చిన కార్యక్రమాలు ఏమైనా ఈనాడు కొనసాగిస్తున్నారా?,నేను బటన్ నొక్కుతాను అనే కార్యక్రమం తప్పించి ఈ రోజు బీసీలకు సంబందించి కార్పొరేషన్ లు గాని ఫెడరేషన్లు గానీ నామమాత్రంగా పెట్టి కులాలను విభజించాడు గానీ వాటికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వని మోసకారి జగన్ రెడ్డి....బీసీలలో చదువుకున్న యువకులుచాలామంది ఉన్నారు... కనీసం బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేసే బాధ్యత తీసుకోలేదు , గత ప్రభుత్వంలో ఆదరణ పథకం ద్వారా కులవృత్తులు చేసుకునే వారికై తీసుకొచ్చిన పనిముట్లను గతంలో కొన్ని పంపిణీ చేయగా ప్రస్తుతం గోడౌన్ లో మగ్గుతో నాలుగున్నరేళ్ళుగా తుప్పు పడుతున్నాయని వాటిని ఇచ్చే ప్రయత్నం జగన్ రెడ్డి చేయలేదు గతంలో బీసీలు పేదవాళ్ళు....బయట చదువులు చదువుకునే ఉద్దేశంతో విదేశీ విద్య పథకాన్ని గతంలో తీసుకొస్తే ఈ రోజు ఒక్క రూపాయ్ నిధులను గానీ విదేశాలలో చదువుకునే అవకాశాన్ని పోగొట్టింది జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీ కులస్తులు దాదాపు 75 మందిని ఊచకోత కోసి, అన్ని విధాల బీసీ కులస్తులను అనుగులొకే ప్రయత్నం చేసాడు జగన్ రెడ్డి . రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఏ బీసీ కులాలను అయితే అనగదొక్కారో వారికి ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకొస్తాం....రేపు జనసేన, తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టాక బలహీన వర్గాల తో కలిసి అధికారాన్ని పంచుకునేది కూడా తెలుగుదేశం ప్రభుత్వంమే....బీసీలకు చిత్తశుద్ధితో పనిచేసే పరిస్థితి లేదు...బీసీలను పూర్తిగా నమ్మే పరిస్థితి వైకాపా ప్రభుత్వానికి జగన్ మోహన్ రెడ్డికి లేదు..బలహీన వర్గాలు తెలుగుదేశం పార్టీతో కలిసి ముందుకెళ్లాలి. ఈ కార్యక్రమంలో రాళ్లబండి రామరాజు, లక్ష్మణ్ హేమంత్ కుమార్,బద్రి, చంద్రగిరి బాబు,అబ్దుల్ రహీం, సభాపతి విజయలక్ష్మి, పరిమి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వడియ రాజులు టిడిపిలో చేరిక



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దాచేపల్లి మండలం నడికుడి గ్రామం బిసి వడ్డెర (వడియారాజుల) సామాజిక వర్గానికి చెందిన 25 కుటుంబాలు వైసీపీ పాలన పట్ల విసుగు చెంది,తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరటం జరిగింది.పార్టీలోకి చేరిన వారు పల్లపు కృష్ణ,పల్లపు శ్రీనివాసరావు,పల్లపు కోటేశ్వరరావు,పల్లపు శంకర్ శివ, పల్లపు మోహన్ రావు,పల్లపు నరసింహారావు,పల్లపు గురువారావు, తమ్మిశెట్టి కోటేశ్వరరావు,తమ్మిశెట్టి శంకర్రావు, ఉప్పు శ్రీను బాబు,నారాయణపురం పల్లపు వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ, పల్లపు విష్ణుకుమార్,చింతకాయల వెంకటేష్ ( ముదిరాజు)మొత్తం 25 కుటుంబాలు నడికుడి గ్రామ పార్టీ ఆద్వర్యంలో వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరటం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్రా పుల్లయ్య, సొసైటీ నారాయణ, దండా వెంకట్రామయ్య,యానాల శ్రీను, కొరిమెళ్ళ బుల్లబ్బాయి,కొరిమెళ్ళ కొండలు, కొరిమెళ్ళ సైదులు, బండ్ల వెంకటేశ్వర్లు, నల్లబోతు బ్రహ్మయ్య, యానాల నాగేశ్వరరావు,జాస్తి శంకర్రావు,అయినాల శ్రీరాములు పాల్గొన్నారు.

# బీఎస్పీ అభ్యర్థి నామినేషన్



తెనాలి,మేజర్ న్యూస్: బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి కారుమంచి సునీల్ సందీప్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.తెనాలి నియోజకవర్గ నలుమూలల నుంచి తరలి వచ్చిన బిఎస్పి శ్రేణులు,అభిమానులతో ఐతానగర్ నుండి డీజే తీన్మార్ వాయిద్యాలతో ఊరేగింపుగా తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయము వరకు వచ్చి తన నామ పత్రం సమర్పించారు.

# శ్రీ భ్రమర టౌన్షిప్ జెనిత్ సిటీలో గంగ భ్రమరాంబ సమేత శ్రీ నాగమల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహొత్సవాలు



వినుకొండ మేజర్ న్యూస్: మండలంలోని శ్రీ భ్రమరా టౌన్ షిప్ జేనిత్ సిటీలో గంగ భ్రమరాంబ సమేత శ్రీ నాగమల్లేశ్వర స్వామి, గణపతి, కాలభైరవ ,నవగ్రహ, వీరభద్ర, భద్రకాళి, వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి , అభయ ఆంజనేయ స్వామి, ధ్వజ, ఆలయ గోపర శిఖర యంత్ర, విగ్రహ ప్రతిష్ట మహొత్సవాలు శుక్రవారం నుండి గుండెపూడి నాగరాజ శేఖర శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మహొత్సవలు జరుగుతున్నాయి. మొదటిరోజు వేద పండితులు గణపతి పూజ, కంకణ, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, దేవతా విగ్రహాల జలాధివాసం, అగ్ని ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో శ్రీ భ్రమరా టౌన్షిప్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి గళ్ళ రామచంద్ర రావు, గుంటూరు పశ్చిమ ఉమ్మడి %మీూా%అభ్యర్థి గళ్ళ మాధవి, భ్రమరా టౌన్షిప్ డైరెక్టర్ లక్ష్మీపతి రాజు, శ్రీ భ్రమరా అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ సుజిని రామ్మోహన్ రావు, డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ సర్కిల్ వ్యవస్థాపకులు డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య ,అచ్యుత గురునాథం దంపతులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ జాయింట్ సెక్రటరీగా డేగల మహేష్



రెంటచింతల మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీగా యువకుడు ఉత్సాహవంతుడు విద్యావేత్త డేగల మహేష్ నియమిస్తూ పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెంటచింతల మండలానికి చెందిన మహేష్ పార్టీ ఆవిర్భావం నుంచి వైసీపీలో పార్టీల్లో చురుగ్గా పాల్గొంటూ తనకంటూ ఓ మంచి గుర్తింపును తెచ్చుకున్నారు.అని అన్నారు ఎన్నికల సమయంలో దళిత వర్గానికి చెందిన మహేష్ పదవి కట్టబెట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మహేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పీఆర్కే గెలుపుకోసం శక్తి వంచనలేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కారకుడైన వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి, పూజల రామయ్య, మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాల ఉమామహేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు పూజల రామయ్య, ఉమా రామాంజనేయరెడ్డి, పమ్మి సీతారెడ్డి, అన్నపురెడ్డి సాంబ, తుమ్మ ఇన్నారెడ్డి, గురవారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బంపర్ మెజార్టీలతో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం: జీవీ



వినుకొండ మేజర్ న్యూస్: రాష్ట్రంలో జూన్ 4 ఫలితాల్లో బంపర్ మెజార్టీలతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని స్పష్టం చేశారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు. కనీసంలో కనీసం 150 నుంచి 160 మంది ఎమ్మెల్యేల బలంతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. శుక్రవారం పల్నాడు జిల్లా వినుకొండ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు జీవీ ఆంజనే యులు. ఒక సెట్ నామినేషన్ పత్రాలను శుక్రవారం రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు వినుకొండ పాత శివాలయంలో కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. నామినేషన్ పత్రాలకు జీవీ ఆంజనేయులు దంపతులు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వినుకొండ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని రిటర్నింగ్ అధికారి వి.సుబ్బారావుకు ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా నామినేషన్ సమర్పించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని మక్కెన మల్లికార్జురావు సంతకం చేసి ప్రతిపాదించారు. ఈ నెల 24న జీవీ ఆంజనేయులు రెండో సెట్ నామిషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం మాట్లాడిన జీవీ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వచ్చి ఈ నెల 24న రెండో సెట్ నామినేషన్ వేస్తానని తెలిపారు. పల్నాడు ఫ్యాక్షన్ పగలు చల్లారన్నా, ఈ కరవుసీమకు పచ్చతోరణం కట్టాలన్నా అది చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. అందుకోసం పల్నాడు జిల్లాలో ఏడుకు ఏడు అసెంబ్లీ స్థానాలు, నరసరావుపేట ఎంపీ స్థానాన్ని ప్రత్యర్థుల్ని ఊహించని ఆధిక్యాలతో గెలిపించి అధిష్ఠానానికి కానుకగా ఇవ్వాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు నాగశ్రీను రాయల్, న్యాయవాది రామకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మంచాల బాధితులను పరామర్శించిన కలెక్టర్







గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చేబ్రోలు మండలం మంచాల గ్రామంలో విరోచనాలు, వాంతులు లక్షణాలతో అనారోగ్యానికి గురై మంచాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న వారిని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ( ట్రైనీ ) స్వప్నిల్ జగన్నాధ్ లతో పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారిని జిల్లా కలెక్టర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని , వాంతులు , విరోచనాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు గ్రామంలో వైద్యులు నిరంతరం అందుబాటులో వుంటారని , ఇబ్బందికర పరిస్థితులు వున్నవారిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి , పొన్నూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మేరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరాలను తెలియజేస్తూ, మంచాల గ్రామంలో వాంతులు, విరోచనాలతో గురువారం సాయంత్రం , శుక్రవారం ఉదయం నుండి సుమారు 50 మంది అనారోగ్యానికి గురైయ్యారని , వెంటనే వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించడం జరిగిందని , స్వల్ప లక్షణాలు వున్న వారిని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలోనూ , ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రలోనూ చికిత్స అందిస్తున్నామన్నారు. ఎక్కువగా లక్షణాలు వున్న ఇద్దరిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి , ఇద్దరినీ సంగం జాగర్లమూడి లోని డివిసి ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా వుందని , పది మంది మాత్రమే గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్నారని , వీరిని కూడా త్వరలోనే డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఇప్పటికే ఇంటింటి సర్వే నిర్వహించి అనారోగ్య బాధితులను గుర్తించి వైద్య శిబిరాల్లో చికిత్స అందించడం జరుగుతున్నదన్నారు. గ్రామంలో శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా పానకాన్ని నిల్వ వుంచుకొని త్రాగడం వలనే వాంతులు, విరోచనాలకు గురి అయినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ గ్రామంలో వాంతులు , విరోచనాలకు గల కారణాలపై పూర్తి స్థాయిలో విశ్లేషించాలని , ప్రజలు సేవించిన పానకం శాంపిల్స్ తో పాటు, గ్రామంలో సరఫరా అవుతున్న మంచినీటిని శాంపిల్స్ తీసి వెంటకనే పరీక్షలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య , ఫుడ్ కంట్రోల్ శాఖాధికారులను ఆదేశించారు. గ్రామంలో మరోసారి ఇంటింటి సర్వే నిర్వహించి అనారోగ్య బాధితులు వుంటే ఆసుపత్రులకు తరలించాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ఇబ్బందికర పరిస్థితులు వున్న వారిని మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ లు గ్రామంలో అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 30 పడకలతోనూ , పొన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 20 పడకలతోనూ ప్రత్యేక వార్డులను సిద్ధం చేయడం జరిగిందని , అక్కడి వైద్యులను సమన్వయం చేసుకుంటూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో సక్రమంగా మంచినీరు సరఫరా అయ్యేలా పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను, డిపిఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. విజయ లక్ష్మీ, జిల్లా పంచాయితీ అధికారి శ్రీదేవి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్. ఈ సురేష్, ఫుడ్ కంట్రోలర్ రవీందర్ రెడ్డి , డిపిఎంఓ డా. చుక్కా రత్నమన్మోహన్ తహశీల్దార్ రమాదేవి, యంపీడీఓ జ్యోతి, వైద్య , పంచాయతీ , రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.